

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
18 జులై 2025 పేజీలు : 08
శుక్రవారం

నేటి దినపత్రిక సూర్య వార్షికోత్సవ శుభాకాంక్షలు

దిలీప్ స్కూల్ ఆఫ్ నర్సింగ్

Recognized by Govt. of Andhra Pradesh & A.P Nursing council (INC) Affiliated Dr. YSR. University of Health Sciences. Vijayawada. A.P

GNM (Staff Nurse), MPHW (F), B.Sc. Nursing, ANM, Technician, X -Ray Courses

పై కోర్సులకు ఇంటర్ పాసైనవారు, 24 సం॥రాల లోపు వారు అర్హులు.
ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇబిసి, మైనారిటీ విద్యార్థులకు ప్రభుత్వ స్కాలర్ షిప్ సౌకర్యం కలదు.

అడ్మిషన్లు జరుగుచున్నవి

పై కోర్సులలో చేరదలచినవారు ఒరిజినల్ సర్టిఫికేట్లతో నేరుగా సంప్రదించగలరు.

ప్రభుదాస్
కరస్పాండెంట్

తల్పగిరి కాలని,అయ్యప్పగుడి దగ్గర, నెల్లూరు - 524004

ఫోన్ నెం. 0861-2329903, సెల్ నెం. 9849017633

## ఐదేళ్లూ అరాచకాలు.. ఇప్పుడేమో సూక్తులా !



- జగన్ రెడ్డి తీరుతోనే నేరప్రవృత్తిలో వైసీపీ నేతలు
- తప్పులు చేసిన ఏ ఒక్కరినీ కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదు
- వెదనపర్తి శ్యాంరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

2లో

నేటి దినపత్రిక సూర్య వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకొంటూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య 18 సం॥లు పూర్తి చేసుకొని 19వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి మా హృదయ పూర్వక శుభాకాంక్షలు

PROCESSED PACKED & MARKETED BY

TANDOORI TORPEDO | BUTTERFLY | SPRING ROLLS | PRAWN SAMOSA

ALPHA MARINE LIMITED

Sy.No. 587 & 591 Gandavaraqm to Peyyalapalem Road, Bodduvaripalem Village, Kodavaluru Mandalk, Kammavaripalem Post, Nellore. ANDHRAPRADESH -524316, INDIA.

Contact us on jithroshan@alphamarinelimited.com +91 8919245415

నేటి దినపత్రిక సూర్య వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ పద్మావతి కాలేజ్ ఆఫ్ నర్సింగ్

Recognized by Govt. of Andhra Pradesh & A.P Nursing council (INC) Affiliated Dr. YSR. University of Health Sciences. Vijayawada. A.P

4 Year B.Sc., Nursing Course

2 YEARS POST BASIC B.SC. NURSING COURSE

అడ్మిషన్లు జరుగుచున్నవి

B.Sc., Nursing, GNM/ANM

బి.వి.హెచ్.వి ప్రసాద రావు
సెక్రటరి & కరస్పాండెంట్
చైతన్యపురి, వేదాయపాళెం, నెల్లూరు - 524004
సెల్ : 9246437438, 8500145135

నేటి దినపత్రిక సూర్య వార్షికోత్సవ శుభాకాంక్షలు

రుచికి... సుచికి... నమ్మకానికి... నాణ్యతకి... చిరునామా

SRI DURGA

fssai

Pickles & Spices

Navalakula Gardens, Nellore-2
Cell No: 9391688723, 7997951079

నేటి దినపత్రిక సూర్య వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకొన్న నేటి దినపత్రిక సూర్య 18 సం॥లు పూర్తి చేసుకొని 19వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి మా హృదయ పూర్వక శుభాకాంక్షలు

టి. వేణుగోపాల్
ప్రాజెక్ట్ డైరెక్టర్
ఏ.పి హౌసింగ్ కార్పొరేషన్, నెల్లూరు
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

## అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు పని చేస్తున్నారు

'ఇంటింటికి టీడీపీ' సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



వివరాలు 2లో

నేటి దినపత్రిక సూర్య వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకొన్న నేటి దినపత్రిక సూర్య 18 వసంతాలు పూర్తి చేసుకొని 19వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి మా హృదయ పూర్వక శుభాకాంక్షలు

అభినందనలతో...
కె. శ్రీనివాస రావు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
ఎస్ఎస్ఎల్సి & ఎస్బి డివిజన్ - గూడూరు

నేటి దినపత్రిక సూర్య వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకొంటూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య 18 వసంతాలు పూర్తి చేసుకొని 19వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి మా హృదయ పూర్వక శుభాకాంక్షలు

ఎన్.ఎస్.ఆర్ మారుతీ ప్రసాద్
జనరల్ మేనేజర్

వై. శ్రీనివాసులు
అసిస్టెంట్ డైరెక్టర్

కె. శామ్యూల్
ఐపిఓ

మరియు కార్యాలయ సిబ్బంది, జిల్లా పరిశ్రమల కేంద్రం - నెల్లూరు

# అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు పని చేస్తున్నారు

- అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలి
- ప్రజల్లోకెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకోండి
- ఏడాది కాలంలో కూటమి సాధించిన విజయాలు ప్రజలకు వివరించండి
- ఇఫ్కో కిసాన్ సెజ్, మిధాని, షుగర్ ఫ్యాక్టరీలలో పరిశ్రమల స్థాపన ద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తాను
- ఎవరూ నిరాశపడొద్దు.. జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుంది
- 'ఇంటింటికి టీడీపీ' సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** టీడీపీ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆదర్శంగా తీసుకొని పని చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆమె కోవూరు మండలంలోని ఎన్ఎస్ఆర్ కాలని, నందలగుంట, పాటూరు గ్రామాలలో పర్యటించారు. స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇల్లిల్లూ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి. సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పాలనకు కూటమి ప్రభత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించారన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు ఆత్మీయ స్వాగతం పలుకుతున్నారని, తన పర్యటనలో చూసిన ప్రజా స్పందనను తెలియజేశారు. గడచిన ఐదేళ్లలో తట్టెడు మట్టికి నోచుకోని రోడ్లు కూటమి ఏడాది పాలనలో బాగు పడ్డాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో ఇవ్వనంత మొత్తాన్ని అవ్వా తాతలకు పెన్షన్‌గా అందజేస్తున్నామన్నారు. దివ్యాంగుల పెన్షన్ మొత్తాన్ని రెట్టింపుతో పాటు దీపం 2 ద్వారా ప్రతి ఏటా ఉచితంగా 3 గ్యాసు సిలిండర్లు అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ 15 వేలు అందిస్తూ తల్లిదండ్రులకు పిల్లల చదువుల ఆర్థిక భారం తగ్గిస్తున్నామన్నారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందిచడంతోపాటు ఆగస్ట్ 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించబోతున్నట్టు వెల్లడించారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నపుడు జండా మోసిన కార్యకర్తలను ఆదుకుంటానని హామీ ఇచ్చామని, కార్యకర్తల కష్ట ఫలితంగానే తాను ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచానని, ఏ సమస్య ఉన్నా తనతో నేరుగా చెప్పాలని, ఎవరూ నిరాశ చెందవద్దని కోరారు. కోవూరు ప్రజల ఆదరాభిమానాలే తన బలమన్నారు. కోవూరు నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి వాగ్దానం అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ఇఫ్కో కిసాన్ సెజ్, మిధాని, షుగర్ ఫ్యాక్టరీలలో పరిశ్రమల స్థాపనకు ఎంపి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు మండల టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, స్థానిక టిడిపి నాయకులు అత్తిపల్లి శివారెడ్డి, జానకి రామయ్య, విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లూ అరాచకాలు.. ఇప్పుడేమో సూక్తులా !

- జగన్ రెడ్డి తీరుతోనే నేరప్రవృత్తిలో వైసీపీ నేతలు
- తప్పులు చేసిన ఏ ఒక్కరినీ కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదు
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- వెదనపర్తి శ్యాంరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఐదేళ్లూ అరాచకాలు చేసి.. ఇప్పుడేమో సూక్తులు మాట్లాడటంపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. జగన్‌రెడ్డి తీరుతోనే వైసీపీ నేతలు నేర ప్రవృత్తిలో ఉన్నారన్నారు. ఇటీవల వైసీపీ నేతల చేతిలో హత్యాయత్నానికి గురైన వెదనపర్తి శ్యాంరెడ్డిని గురువారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముత్తుకూరు మండలం పంటపాళెంలో టీడీపీ నేత వెదనపర్తి శ్యాంరెడ్డిని వైసీపీ లీడర్ లెనిన్ కత్తితో పొడిచేశారన్నారు. చావు అంచు వరకు వెళ్లిన శ్యాంరెడ్డిని అపోలో ఆస్పత్రి వైద్యులు ఎంతో శ్రమించి కాపాడారన్నా రు. దేవుడి దయ కూడా తోడై శ్యాం క్షేమంగా ఇంటికి వచ్చారన్నారు. అధికారం పోయినా వైసీపీ నేతల తీరు మారలేద న్నారు. జగన్ రెడ్డి నుంచి కాకాణి గోవర్ధన్ రెడ్డి వరకు అందరికీ దుర్మార్గాలు చేయడం అలవాటుగా మారిపోయిందన్నారు. అన్నపూర్ణ లాంటి ఏపీని నేరాలకు నిలయంగా మార్చిన జగన్ రెడ్డి.. ఇప్పుడు మీడి యా ఎదుట ప్రవచనాలు పలుకుతున్నాడని ఎద్దేవా చేశారు. కాకాణి లాంటి వారు మా కుటుంబ సభ్యులను దూషించినప్పుడు వైసీపీ అధ్యక్షుడిగా జగన్ రెడ్డి ఏం చేస్తున్నాడన్నారు. అక్రమ కేసులతో ఎంత మంది టీడీపీ నాయకులను జైళ్లకు పంపించారో గుర్తుందా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడుతో పాటు మా పార్టీ నాయకులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలను ఎంతో మందిని అక్రమ కేసులతో జైళ్లకు పంపారన్నారు. ఈ రోజు లెక్కకు మించి తప్పులు చేసిన ఒకరిద్దరు వైసీపీ నేతలు చట్ట ప్రకారం లోపలికి వెళితే సూక్తులు చెబుతున్నారన్నారు. జగన్ రెడ్డి తీరుతోనే వైసీపీ నాయకులు ఇలా తయారయ్యారని, చిన్నాయన ప్రాణాలంటేనే ఆయనకు లెక్కలేదు.. వైసీపీ శ్రేణులు కూడా అదే ఫాలో అవుతున్నారన్నారు. ప్రశాంతతకు మారుపేరైన సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి రాజకీయ రంగ ప్రవేశం తర్వాత పరిస్థితులు దారుణంగా తయారయ్యాయన్నారు. తనపై 18 అక్రమ కేసులు బనాయించాడని, 50 మందికి పైగా టీడీపీ నాయకులు, కార్యకర్తలను అక్రమ కేసులతో జైలుకు పంపించాడని గుర్తు చేశారు. పాపాలు పండి ఈ రోజు జైలులో ఉన్నారన్నారు. శ్యాంరెడ్డిని చంపేందుకు ప్రయత్నించిన లెనిన్‌కు అంత కొవ్వేంటి.. బరి తెగించినందుకే ఈరోజు కొడుకులతో సహా జైలుకెళ్లాడన్నారు. ఇలాంటి చర్యలు సరైనవి కావని, తప్పులు చేస్తే ఎవరినైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

## నారాయణ ఉద్యోగుల దాతృత్వం

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నారాయణ విద్యాసంస్థల్లో ఎలక్ట్రిషన్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల స్వర్గస్తులైన షేక్ ఆరిఫ్ అహ్మద్ కుటుంబానికి విద్యాసంస్థల ఉద్యోగులు అండగా నిలిచారు. రూ.లక్ష 59 వేలు సేకరించి నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ.. ఆరిఫ్ అకాల మరణం తమని కలచివేసిందన్నారు. ఉద్యోగులంతా కలిసి ఆరిఫ్ కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమన్నారు. విద్యాసంస్థల తరపున ఆరిఫ్ కుటుంబానికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని వేమిరెడ్డి తెలిపారు.




## జిల్లా పశుగణాభివృద్ధి సంఘం సర్వసభ్య సమావేశం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు పట్టణంలో గురువారం జరిగిన జిల్లా పశుగణాభివృద్ధి సంఘం సర్వసభ్య సమావేశంలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. సమావేశానికి హాజరైన కార్యనిర్వాహక సభ్యులు, సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంఘం పశురైతుల అభివృద్ధికి చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని చైర్మన్ కొండ్రెడ్డి వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో విజయ డెయిరి మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ మోహన్, విజయ డెయిరీ డైరెక్టర్ భవానిశంకర్ రెడ్డిగారు, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యనిర్వాహక సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారత ఎన్నికల సంఘం - ఇండియా ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెమొక్రటిక్ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్స్‌కు ఎన్నికల జాబితా నిర్వహణ ఎలక్ట్రోలర్ మేనేజ్మెంట్ శిక్షణ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 118- నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్ట్రోరల్ రిజిస్టర్ అధికారి, 118- నెల్లూరు రూరల్ నియోజకవర్గం, నెల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారి అనూష ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 6వ బ్యాచ్ బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. కార్యక్రమం 48 మంది బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల రెవెన్యూ అధికారి కృష్ణ ప్రసాద్,డి. టి జమీర్ బాషా, పలు శాఖల అధికారులు తదితరులు పాలొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని రైతుల ఆందోళన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని శకునాలపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో గత నాలుగు నెలల క్రితం ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షానికి కాలిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని గురువారం కుర్రపల్లి సబ్ స్టేషన్ ఎదుట రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్లో భాగంగా సాగు చేసిన సజ్జ, ఇతరత్రా పంటలకు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయకపోవడంతో నీటి తడులు అందించలేక ఎండు దశకు చేరుతున్నాయని వాపోయారు. సంబంధిత అధికారులకు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు విన్నవించినా.. కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎండుతున్న పంటలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య, రైతులు వెంకటేశ్వర్లు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి చేతుల మీదుగా

# స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు అందుకున్న మంత్రి నారాయణ

- రాష్ట్రం నుంచి ఐదు మున్సిపల్ కార్పొరేషన్‌లకు అవార్డులు
- వివిధ కేటగిరీల్లో అవార్డులు దక్కించుకున్న ఏపీ మున్సిపాల్టీలు
- విజయవాడ, గుంటూరు, తిరుపతి, జీవీఎంసీ, రాజమండ్రి కార్పొరేషన్‌లకు అవార్డులు
- సీఎం చంద్రబాబు నిరంతర పర్యవేక్షణతోనే అవార్డులు దక్కాయన్న మంత్రి నారాయణ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా మార్చాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం అని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణతోనే రాష్ట్రంలోని మున్సిపాల్టీలు మరోసారి స్వచ్ఛత అవార్డులు దక్కించుకున్నాయన్నారు. రాష్ట్రంలోని మునిసిపాలిటీలను డంపింగ్ యార్డ్ రహితంగా మార్చేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-2025 అవార్డుల ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రపతితో పాటు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్, దేశంలోని వివిధ రాష్ట్రాల పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు, అధికారులు హాజరయ్యారు. ఈసారి ఆంధ్రప్రదేశ్ లోని ఐదు మున్సిపల్ కార్పొరేషన్‌లు వివిధ కేటగిరీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు దక్కించుకున్నాయి. ఆయా కార్పొరేషన్ల అధికారులతో కలిసి మంత్రి నారాయణ రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. దేశం మొత్తం మీద కేవలం 23 మున్సిపాల్టీలు మాత్రమే స్వచ్ఛ సూపర్ లీగ్ అవార్డులు దక్కించుకోగా, వాటిలో మూడు మున్సిపాల్టీలు ఆంధ్రప్రదేశ్ నుంచే ఉన్నాయి. పది లక్షల జనాభా దాటిన నగరాల్లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, మూడు లక్షల నుంచి పది లక్షల జనాభా కలిగిన నగరాల్లో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, 50 వేల నుంచి మూడు లక్షల జనాభా కలిగిన కేటగిరీలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లు స్వచ్ఛ సూపర్ లీగ్ అవార్డులు దక్కించుకున్నాయి. గత మూడేళ్లలో ఒక్కసారైనా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో మొదటి మూడు స్థానాల్లో ఏదేని అవార్డు దక్కించుకోవడంతో పాటు 2024 - 25 ఏడాదిలోపు మొదటి 20 స్థానాల్లో నిలిచిన నగరాలను స్వచ్ఛ సూపర్ లీగ్ అవార్డులకు ఎంపిక చేశారు. దీంతో స్వచ్ఛ అవార్డుల్లో ఎప్పుడూ ముందంజలో ఉండే ఇండోర్, సూరత్, నవీ ముంబయి నగరాల వరుసలో విజయవాడ, గుంటూరు, తిరుపతి కూడా వచ్చి చేరాయి. ఇక మినిస్టీరియల్ అవార్డు స్పెషల్ కేటగిరీలో సఫాయి మిత్ర సురక్షిత నగరాల్లో గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ ప్రథమ స్థానంలో నిలిచింది. ఇక మినిస్టీరియల్ అవార్డుల్లో రాష్ట్రస్థాయిలో రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్ అవార్డు దక్కించుకుంది. ఆంధ్రప్రదేశ్‌కు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం మున్సిపల్ శాఖ పనితీరుకు నిదర్శనమని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఇది రాష్ట్రానికి ఎంతో గర్వకారణమన్నారు. అవార్డులు రావడానికి కారణమైన అధికారులు, పారిశుధ్య సిబ్బందిని మంత్రి నారాయణ అభినందించారు. భవిష్యత్తులో అన్ని మునిసిపాలిటీలు పోటీతత్వంతో పని చేసి మరిన్ని అవార్డులు దక్కించుకునేందుకు కృషి చేయాలని సూచించారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరానికి రాష్ట్రంలో 4వ స్థానం.. జాతీయ స్థాయిలో 37వ ర్యాంకు

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో భాగంగా 2024-25 వార్షిక సంవత్సరానికి గాను నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు, జాతీయస్థాయిలో 37వ ర్యాంకు సాధించిందని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక వీడియో ప్రకటన ద్వారా వివరాలను తెలియజేశారు. కమిషనర్ మాట్లాడుతూ.. గత ఏడాది (2023) జాతీయ స్థాయిలో 130వ ర్యాంకులో ఉన్న నెల్లూరు నగరం, ఈ ఏడాది అసాధారణ పురోగతిని నమోదు చేయడం గర్వకారణంగా నిలిచిందని తెలిపారు. రాష్ట్ర పురపాలక పట్టణ శాఖ మంత్రి పొంగూరు నారాయణ మార్గదర్శకత్వంలో, నెల్లూరు రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సారథ్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్ లో కేంద్ర రాష్ట్రస్థాయిలో ఉన్నతమైన ప్రగతిని సాధించామని కమిషనర్ వెల్లడించారు. ఈ ప్రతిష్టాత్మక

**కమిషనర్ వై.ఓ నందన్**



విజయానికి ప్రధాన కారణాలుగా నగరంలోని పారిశుధ్య వసతుల మెరుగుదల, శుద్ధి కార్యక్రమాల విస్తరణ, ఘన వ్యర్థాల శాస్త్రీయంగా నిర్వహణ, రీసైక్లింగ్ కేంద్రాల ప్రాముఖ్యత, పబ్లిక్ టాయిలెట్లు, సివరేజ్ వ్యవస్థల్లో సాధించిన అభివృద్ధి అని కమిషనర్ స్పష్టం చేశారు. పై అంశాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పర్యవేక్షించడంలో పారిశుధ్య విభాగం సిబ్బంది, ఇంజినీరింగ్ శాఖ సిబ్బంది అండ్ పిఎంయు సిబ్బంది అందరూ అహర్నిశలు ఉత్తమ కృషి చేశారని కమిషనర్ అభినందించారు. ఇది మాత్రమే కాకుండా, నగర ప్రజల చురుకైన భాగస్వామ్యం, ప్రజలలో పారిశుధ్య నిర్వహణ పట్ల పెరిగిన చైతన్యం వంటి అంశాలు కలిసి ఈ విజయాన్ని సాధించడానికి దోహదం చేశాయని కమిషనర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పారిశుధ్య సిబ్బందితో పాటు నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు కమిషనర్ ప్రకటించారు. నెల్లూరు నగరాన్ని మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా మార్చేందుకు ఈ విజయం మరింత ప్రేరణగా నిలవనుందని, నగరవ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణలో ప్రజలందరూ మరింతగా భాగస్వామ్యం కావాలని కమిషనర్ ఆకాంక్షించారు.

## త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరుగుతున్న భవన మరమ్మత్తు పనులను గురువారం పంచాయతీరాజ్ డీఈ సీహెచ్ మణికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు రూ.27 లక్షలతో శిథిలావస్థకు చేరిన ఎంపీడీవో కార్యాలయ భవనానికి మరమత్తులు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా భవనానికి స్లాబు వేయనుండడంతో రాడ్ బెండింగ్ పనులు పరిశీలించామన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ స్లాబు, ఇతరత్రా వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపలి, ఏఈ శ్రీనివాసరాజు, సిబ్బంది పాల్గొన్నారు.




## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ యువ నాయకుడు తుమ్మల కిరణ్ పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండలంలోని మాసాయిపేట గ్రామంలో టీడీపీ నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుత ఉన్నాయా, పాలన ఎలా ఉందని తెలుసుకుని ప్రజలకు అవగాహన కల్పించారు. ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉనట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్:** తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి ఉంచి అదనపు తరగతులు నిర్వహించాలని ఎంఈవో-1 షేక్ మస్తాన్వలి సూచించారు. గురువారం పట్టణంలోని నార్త్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన, పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులచే కిట్స్కు సంబంధించిన బయోమెట్రిక్ వేయించారు. అనంతరం విద్యార్థుల, ఉపాధ్యాయుల రిజిస్టర్లు పరిశీలించి, మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కప్పా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నామమాత్రపు వైద్య సేవలపై నిరసన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** 104 వాహనాలు గ్రామాల్లో నామమాత్రపు వైద్యసేవలు అందించడంపై గురువారం మండలంలోని బండగానిపల్లి పంచాయతీ కృష్ణారెడ్డిపల్లి గ్రామస్తులు సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య, ఎంపీటీసీ విజయమ్మలు మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా ఉందన్నారు. 104 వాహనాలు బీపీ, షుగర్ వ్యాధులకే పరిమితమయ్యాయన్నారు. సచివాలయాల అనుబంధంగా ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు సరైన వైద్యసేవలు అం దించకపోవడంతో పేదలు ప్రైవేటు వైద్యశాలలకు పరుగులు తీసి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి గ్రామంలో 104 వాహన వైద్యసేవలు అందించేలా అధికారులు చర్యలు చేపట్టడంతోపాటు అన్నిరకాల పరీక్షలు నిర్వహించేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ

- మోసానికి మారుపేరు చంద్రబాబు
- ప్రజలను దగా చేయడంలో ఆయన దిట్ట
- వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి




**రాపూరు / సైదాపురం, మేజర్‌న్యూస్ :** చంద్రబాబు అంటే మోసం, వంచన, దగా అని వైసీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామకుమార్‌రెడ్డి విమర్శించారు. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రాపూరు మండలంలోని వైఎస్సార్ సీపీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పాపకన్ను మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతిపల్లి సమీపంలోని పాపకన్ను గార్డెన్స్‌లో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేదురుమల్లి రామకుమార్ రెడ్డి పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఎన్నికల్లోనూ నోటికి వచ్చిన అబద్ధాలు చెప్పడం, బూటకపు హామీలు ఇవ్వడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. 2014, 2024 ఎన్నికల్లోనూ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని లేదంటే నిరుద్యోగ భృతి 3వేలు ఇస్తానని మొండి చెయ్యి చూపాడని గుర్తుచే శారు. ఏడాదికి 4లక్షల చొప్పున ఐదేళ్లల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానన్న పెద్ద మనిషి ఇప్పటి వరకు నాలుగు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాలంలో వచ్చిన పరిశ్రమలను చంద్రబాబు రిబ్బన్ కట్ చేసి, తానే తెచ్చానని గొప్పలు చెప్పకోవడం సిగ్గు చేటని విమర్శించారు. బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ.. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. గత ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పంపిణీ చేసిన బాండ్లలో ఉన్న హామీలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలకు బాబు చేస్తున్న మోసాలను గ్రామ స్థాయి నుంచి ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు త్వరలో విస్తృత స్థాయి సమావేశాలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపకన్ను మధుసూదన్ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొడ్డు మధుసూదన్‌రెడ్డి, దందోలు లక్ష్మీ నారాయణరెడ్డి, బత్తిన పట్టాభిరామిరెడ్డి, డాక్టర్ ఖాదర్ బాషా, రాపూరు మాజీ సర్పంచ్ పిట్టబోయిన వెంకటసుబ్బయ్య యాదవ్, వైస్ ఎంపీపీ పెంచల్‌రెడ్డి, కొటేశ్వర్ రెడ్డి, మనోహర్ స్వామి, బండి రత్నాకర్ రెడ్డి, ఏటూరి మురళి, పిచ్చిరెడ్డి, రమణా రెడ్డి, వరబాబు, దమ్మాయి రమణయ్య పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బాస్ ఖాతాలోకి లిక్కర్ స్కామ్ డబ్బు : ఎమ్మెల్యే సోమిరెడ్డి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** లిక్కర్ స్కామ్‌లో రూ.3200 కోట్లలో రూ.2900 కోట్లు నేరుగా 'బాస్' ఖాతాలోకి చేరినట్లు తేలిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన ఆరోపణ చేశారు. వెంకటాచలం మండలంలోని శ్రీరామపురంలో మీడియాతో మాట్లాడిన ఆయన, జగన్ పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 2019 నుంచి 2024 వరకూ రాష్ట్రాన్ని పాలించిన బాస్ ఎవరు, మన అమాయకపు బిడ్డ జగనన్నే కదా!' అంటూ సోమిరెడ్డి వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. జే బ్రాండ్ నాసిరకం మద్యం వల్ల గత ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 30వేల మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షలాది మంది మంచం పట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. రీసర్వే పేరుతో రైతులను తీవ్రంగా మోసగించారని, ప్రభుత్వ భూముల రికార్డులను ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు. 'ఐదేళ్ల అరాచక పాలనతో వ్యవస్థలు కూలిపోయాయి. అవి తిరిగి గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోంది' అన్నారు. ప్రజల ముందే మీ బిడ్డ, మీ బిడ్డ అని చెప్పే జగన్ ఇప్పుడు సూక్తులు చెబుతుండడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రజల మానసిక బాధను డబ్బుతో కొనగలిగినట్లు జగన్ వ్యవహరించారని విమర్శించారు. జగన్ పాలనలో అన్యాయపు కేసులు, అరెస్టులు విపరీతంగా జరిగాయని, మంత్రులుగా ఉన్న చాలామందిని అప్పట్లో అక్రమంగా అరెస్టు చేసిన విషయాన్ని ప్రజలు మరిచిపోలేరన్నారు. 'వల్లభనేని వంశీ, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డిలాంటి వారిని అరెస్టు చేసినా వాళ్లు అమాయకులని చెప్పగలమా అని ప్రశ్నించారు. ఇక జగన్ రెడ్డి వచ్చేది లేదు. సచ్చేది లేదు. ప్రజల ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని స్పష్టం చేశారు.

### బుధమగుంట సచివాలయం ప్లానింగ్ సెక్రటరీపై..

# విజిలెన్స్ అధికారులు కాస్త శ్రద్ధ చూపండి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ప్రస్తుతం బుడంగుంట సచివాలయంలో ప్లానింగ్ సెక్రటరీగా పని చేస్తున్న వారు వారి ఆగడాలు రోజురోజుకీ మితిమీరిపోతున్నాయి. వారిని నియంత్రించుటలో ఉన్నత అధికారులు విఫలమయ్యారనే చెప్పవచ్చు. ఎందుకంటే కావలి ప్లానింగ్ సెక్రెటరీ ఒక ప్లాను భవనం నిర్మించడానికి భవన యజమాని ప్లాన్ అప్లై చేస్తే ఏ సచివాలయాల్లో యజమాని నివసిస్తున్నారో, ఆ ప్లాన్ ఆ సచివాలయాలకు వెళ్లాలి, కానీ కావలి పట్టణంలో ఎవరు ప్లాన్ అప్లై చేసినప్పటికీ అది ఒకే సచివాలయానికి ఒకే ప్లానింగ్ సెక్రెటరీ దగ్గరికి వెళుతుంది, ఇది ఎందుకనో అధికారులు గమనించడంలో విఫలమయ్యారు. అనంతరం వారి ఇష్ట రాజ్యముగా లంచ అవతారం ఎత్తి ఒక్క ప్లాన్ కి ఆ సచివాలయంలో సుమారు 5000 రూపాయలు పైగానే తీసుకుంటున్నారు. వార్డులో ఎక్కడ చిన్న, మధ్య తరగతి కుటుంబాలు గృహాలు నిర్మించుకుంటే అక్కడ సచివాలయం సంబంధించిన ఒక వ్యక్తిని పంపి అక్కడ పనులు చేయకూడదు ప్లాన్ ఉందా అని అడిగి లేకపోతే పని ఆపమని చెప్పి అవసరమైతే తనకున్న అధికారాలు పూర్తిగా ఉపయోగిస్తారు. అక్కడ అదే లంచం ఇస్తే వారు గమ్మగా వెళ్ళిపోతారు. ఆ సచివాలయాల ప్లానింగ్ సెక్రటరీ అయితే డబ్బులు ఇవ్వందే ప్లాన్ కదిలివ్వరు, ఒకవేళ డబ్బులు ఇవ్వకపోతే ఏదో ఒక వంక పెట్టి ఆ ప్లాన్ ని రిజెక్ట్ చేస్తారు. కాబట్టి




విజిలెన్స్ అధికారులు వీరిపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు, కోరుతున్నారు. అలాగే ఇతని నెల ఆదాయం సుమారు 60వేల రూపాయలు పైగా ఉంటుందని విశ్వసనీయ సమాచారం. మరి మిగతా నగదు ఎవరెవరు పంచుకుంటారో ఆ పరమాత్మకే తెలియాలి.

## అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు అమర్చిన వాహనాలు నడిపితే కఠిన చర్యలు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** విపరీతమైన ధ్వని పుట్టించే సైలెన్సర్లు బైకర్లపై ఉక్కు పాదం మోపుతున్న నెల్లూరు ట్రాఫిక్ పోలీసులు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అడిషనల్ ఎస్పీ సూచనలతో టౌన్ డిఎస్పి ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిఐ వెంకటరెడ్డి గురువారం నగరంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ అధిక శబ్దం వస్తున్న 25 వాహనాల సైలెన్సర్లును తీసివేయించారు. ప్రజలకు, తోటి వాహన దారులకు అసౌకర్యం కలిగిస్తూ ధ్వని కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లు ఉన్నవారిపై చర్యలు తీసుకున్నట్లు తెలియజేశారు.అదేవిధంగా రణగొణ ధ్వనులు చేసే సైలెన్సుర్లను ఆయా వాహనదారుల చేత ఊడదీయించి తిరిగి వాహనానికి వచ్చిన ఒరిజినల్ సైలెన్సర్లనే బిగించేలా చేశారు. ద్విచక్ర వాహనాల సైలెన్సర్ లతో అధిక శబ్దాలు చేస్తే వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని, అంతేకాకుండా డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, హెల్మెట్ ధరించాలని, పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని ఈ సందర్భంగా సీఐ వెంకటరెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఐ చంద్రమౌళి, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం



**కలువాయి, మేజర్‌న్యూస్ :** రక్తదానం మరొకరికి ప్రాణదానంగా ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుందని కలువాయి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు చల్ల రఘురామిరెడ్డి పేర్కొన్నారు. వెంకటగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పుట్టినరోజు శుభ సందర్భంగా వెంకటగిరిలోని ఎమ్మెల్యే నివాసం వద్ద మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి అందులో పాల్గొని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మీద ఉన్న అభిమానంతో రక్తదానం చేశారు. నేరుగా ఆయనను కలిసి పూల బుకెను అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జీలను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీసులు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య సూచనలతో, టౌన్ డిఎస్పి సిందూ ప్రియ ఆధ్వర్యంలో నేర నియంత్రణకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగా నెల్లూరు టౌన్ పరిధిలోని పోలీసు అధికారులు బుధవారం రాత్రి పలు లాడ్జీలను ఆకస్మిక తనిఖీ చేశారు. లాడ్జిల్లో ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, రాత్రి వేళల్లో లాడ్జిలలో బస చేసిన వ్యక్తిలను ప్రశ్నిస్తూ, వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా లాడ్జి పరిసరాలు స్పష్టంగా కనిపించేలా తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, అనుమానితులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లాడ్జి యాజమాన్యాంకు ఈ సందర్భంగా పోలీసులు సూచించారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలపై సీఐటీయు నిరసన ర్యాలీ

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నెల్లూరు నగరపాలక సంస్థ కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు సిటీ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నున్న స్వతంత్ర పార్కు నుండి విఆర్ సి సెంటర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. దళితులు గిరిజనులు బలహీన వర్గాలుగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తక్షణమే విడనాడాలని డిమాండ్ చేశారు. బలహీనవర్గాల కడుపులు కొట్టి కాంట్రాక్టర్ల జేబులు నింపే టెండర్లను తక్షణమే రద్దు చేయాలని, ఇంజనీరింగ్ విభాగం కార్మికుల జీతాలు పెంచాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు జిల్లా నాయకులు మాదాల వెంకటేశ్వర్లు సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్‌లు మాట్లాడారు. నెల్లూరు నగరంలో మలినాలు వ్యర్థాలు చెత్తాచెదారాలు మలమూత్రాలు అనేక రకాల వైరస్లను చేతులతో శుభ్రపరుస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడే మున్సిపల్ కార్మికుల పనులను అన్యాయంగా కాంట్రాక్టర్లకు అప్పజెప్పడం సరైన పద్ధతి కాదని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో అనేక చట్టాలు రిజర్వేషన్లను పొందుపరిస్తే కూటమి ప్రభుత్వం వాటిని కాలరాసి మరింత దుర్భర జీవితాలను అనుభవించేలా దళితులు గిరిజనులుగా ఉన్న పారిశుధ్య కార్మికుల పనులను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పచెప్పుతున్నదని అన్నారు. ఇంజనీరింగ్ విభాగం కార్మికులు అతి తక్కువ జీతం



పొందుతున్నారని, ఫలితంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే ఇంజనీరింగ్ విభాగం కార్మికుల జీతాలను జీవో నెంబర్ 36 ప్రకారం పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసే సందర్భంలో సచివాలయం వెబ్సైట్లో ప్రభుత్వ ఉద్యోగులుగా మున్సిపల్ కార్మికులు అందరినీ నమోదు చేసి ఉన్నారని జీతాల అమలు సందర్భంలో మాత్రం ఉద్యోగులు కాదని ప్రభుత్వమే మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మొండి వైఖరి విడనాడకపోతే రోజురోజుకీ ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిఐటియు నెల్లూరు రూరల్ కార్యదర్శి కె.పెంచల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలిఅడుగులో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



**కావలి, మేజన్‌న్యూస్ :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కావలి పట్టణం ముసునూరులోని 15, 16 వార్డులలోని 121వ బూత్‌లో పర్యటించారు. వార్డులోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వివరాలను మై టీడీపీ యాప్‌లో అప్ లోడ్ చేసి వారితో సెల్ఫీ దిగారు. కరపత్రాలు అందచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయబోయే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారని, సత్వరం సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో మంత్రి నారా లోకేష్ సూచనలతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో సామాన్య కార్యకర్త నుండి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరూ ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని, సమస్యల సత్వర పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని, అందుకే ఇది మంచి ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వం అని అన్నారు. ప్రజలకు ఏం కావాలో వారి ఆలోచనలకు తగ్గట్టుగా పనులు చేయడం జరుగుతోందన్నారు. అర్హులకు సమయానికి ఎన్టీఆర్ భరోసా అందుతోందని, ఇటీవల విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు అందాయని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ ప్రారంభం కాబోతోందన్నారు. వీటితో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి తిరివీధి ప్రసాద్, యూనిట్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, కేఎస్ఎస్ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారాధ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని గోపన పాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి టిడిపి నాయకులు పొంకు మాల్యాద్రి ఆధ్వర్యంలో యువత ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేస్తూ, ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని ఆయా కుటుంబాలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గోపనపాలెం టీడీపి నాయకులు టీసి మెంబర్ దేవరాల చిన్న వెంగయ్య దేవరాల తిరుపాల్ యాదవ్, పొంకు శ్రీకాంత్ యాదవ్, దేవరాల మదన్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవపై రైతులకు అవగాహన



**కలువాయి, మేజర్‌న్యూస్ :** కలువాయి మండలంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో గురువారం రోజు వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులకు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ సహాయ సంచాలకులు శివ నాయక్, వ్యవసాయ అధికారి కళారాణి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో కొత్తగా వచ్చిన వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరూ వాళ్ళ రైతు సేవా కేంద్రం పరిధిలో ఉన్నటువంటి గ్రామ విస్తీర్ణం పంటలు, చీడపీడలు వాటి నివారణ మొదటి అంశాలపై తప్పక అవగాహన కలిగి ఉండాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఈ పంట, అన్నదాత సుఖీభవ పథకాలను గురించి రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం అన్నదాత సుఖీభవ డెత్ ఫార్మర్సను వెరిఫై చేసి వాళ్ళ లీగల్ హైర్ నామినీని మ్యుటేషన్ చేసుకునే విధంగా వీఆర్వో దగ్గరికి, ఎమ్మార్వో ఆఫీస్ లో చేసుకునేలా తెలిపారు.

## అంతర్జాతీయ న్యాయ వ్యవస్థను పరిరక్షించుకోవాలి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ దేశాల్లోని న్యాయ వ్యవస్థను రక్షించుకొని న్యాయవ్యవస్థలను పరిరక్షించుకోవాలని కావలి లోక్ అదాలత సభ్యులు, జిల్లా లోక్ అదాలత్ మధ్యవర్తుత్వ కేంద్రం సభ్యులు ఎం.మాలకొండరెడ్డి పేర్కొన్నారు అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం మాలకొండ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు న్యాయవ్యవస్థలను గౌరవించి ధర్మబద్ధంగా న్యాయబద్ధంగా జీవన విధానాన్ని అలవర్చుకొని ఆదర్శవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరినారు ప్రపంచ దేశాల్లో ఐక్యరాజ్యసమితి వారు నెదర్లాండ్ దేశంలో ఎగేల్ పట్టణంలో అంతర్జాతీయ న్యాయ స్థానాన్ని ఏర్పాటు చేసి ప్రపంచ దేశాలలో దేశంలోధర్మాన్ని రక్షించడానికి దేశాల మధ్య సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయడానికి ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మన పౌర సమాజంలో కూడా ధర్మాన్ని న్యాయాన్ని బతికించడానికి ప్రపంచ న్యాయాన్ని పరిరక్షించడానికి నేటి యువత న్యాయ శాస్త్రాన్ని అభ్యసించి న్యాయ వ్యవస్థను పరిరక్షించుకుంటూ న్యాయవ్యవస్థకు వన్నెతెచ్చి రాజ్యాంగ నిర్మాతలు కలలు కన్నా సమాజ నిర్మాణానికి కృషి చేయాలని దీనికి యువ న్యాయవాదులు న్యాయ శాస్త్ర కోవిదులను స్ఫూర్తిగా తీసుకొన ప్రపంచ న్యాయాన్ని రక్షించుకోవడానికి న్యాయమూర్తులను రాజ్యాంగ నిర్మాతలను ఆశయాలను పెంపొందించుకొని ప్రపంచ న్యాయ వ్యవస్థను భారత దేశ న్యాయ వ్యవస్థకు ఎనలేని సేవలు అందించి అంతర్జాతీయ న్యాయ దినోత్సవ స్ఫూర్తిని సమాజానికి అందించాలని న్యాయవాదులను ప్రజాప్రతినిధులను కోరుతున్నామన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో బిఎల్ఓలకు శిక్షణ




**కలువాయి, మేజర్‌న్యూస్ :** కలువాయి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి, తిరుపతి జిల్లా కలెక్టర్ అదేశాలు అనుసారం వెంకటగిరి నియోజకవర్గం 122 పరిధిలోని బిఎల్ఓలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలకు మాస్టర్ ట్రైనర్ సైజుద్దీన్ బిఎల్ఓలకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్యాంసుందర్ రాజ, డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్లు, వీఆర్వోలు, మహిళ పోలీసులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాల ధ్రువీకరణపై గ్రామ సభ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** పి 4లో బంగారు కుటుంబాల భవిష్యత్తు కోసం గట్టుపల్లిలో గురువారం సర్పంచ్ కాకాని ప్రశాంతి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. పి4 సర్వేలో పంచాయతీ పరిధిలో గుర్తించిన బంగారు కుటుంబాల జాబితాను అధికారులు గ్రామస్తులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడి సెంటు భూమి లేని కుటుంబాలను కూడా ఉన్నత స్థితికి తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్షమని, ఆ కుటుంబాలలో వెలుగులు నింపాలన్నదే పి4 ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మానస పుత్రిక పి4గా అభివర్ణించారు. పి4తో బంగారు కుటుంబాలలో వెలుగులు నింపాలన్న సంకల్పం నెరవేర్చేందుకు సర్పంచిగా తాను పాల్గొనడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసభ ప్రత్యేక అధికారి రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హామీలమాటలను నిలబెట్టుకుంటున్న కూటమి ప్రభుత్వం



**అభివృద్ధి ఆశయం.. సంక్షేమం లక్ష్యం : మంత్రి ఆనం**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అన్నిప్రాంతాలఅభివృద్ధి ఆశయంగా, అన్నివర్గాల సంక్షేమం లక్ష్యంగా, ఇచ్చిన హామీలు అమలుచేయడంలో అంకితబావంతో తమ కూటమి ప్రభుత్వం ఏడాదిపాలన విజయవంతంగా పూర్తిచేసుకున్నామని, ప్రజలకు సుపరిపాలన అందించామని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలోభాగంగా బుధవారం రాత్రి ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అల్లీపురంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలతో ఇంటింటా పర్యటించారు. అనంతరం బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. ఇంటింటికెళ్ళి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలను వివరించి కరపత్రాలను అందజేశారు. సమస్యలున్నాయా అని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈనంతరం ఏర్పాటుచేసిన సభలో మంత్రి ఆనం ప్రసంగించారు. ఎన్నికల సమయంలో, నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు, ఇచ్చిన మ్యానిఫెస్టో ప్రకారం తమ పాలన సాగుతుందన్నారు. పెన్షన్లు గణనీయంగా పెంచి దేశంలో ఏరాష్ట్రంలోలేని విధంగా అందజేస్తున్నామని, మహిళలకు ఉచిత గ్యాస్‌సిలిండర్లను ఇచ్చామని, తల్లికివందనం పేరుతో విద్యార్థుల తల్లులకు నగదు జమచేశామని, ఐదురూపాయలకే పేదలకు కడుపునింపే అన్నాక్యాంటిన్లను పున:ప్రారంబించామని, మెగా డిఎస్‌సి అమలుచేశామని, పరిశ్రమలు తీసకురానున్నమని, తద్వారా ఉద్యావకాశాలు కల్పించనున్నామని ఆయన పేర్కొన్నారు. ఈనెలలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకంద్వారా నగదు ఇవ్వనున్నామని, వచ్చేనెల15నుండి మహిళలకు ఉచితబస్ సౌకర్యం కల్పిస్తున్నామని, అనంతరం ఆడబిడ్డనిధి కార్యక్రమం అమలుచేస్తామని ఆనం వివరించారు. యువతకు ఉద్యోగావకాశాలకోసం పరిశ్రమలు తెచ్చామని, ప్రాజెక్టుల నిర్మాణాలు, అమరావతి రాజధాని నిర్మాణం ప్రారంభించామని, రోడ్ల గుంతలు పూడ్పించామని, అనేకానేక అభివృద్ధి కార్యక్రమాలకు బాటలు వేస్తున్నామని, ఆత్మకూరు నియోజకవర్గంలో కూడా అన్నిసంక్షేమకార్యక్రమాలు అమలు చేస్తున్నామని, అభివృద్ధికి కోట్లాదిరూపాయల నిధులు సాధించామని, ఇంకా సాధించనున్నామని రామనారాయణరెడ్డి వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చిన ఈ ఒక్క ఏడాదిలోనే ఈకార్యక్రమాలు విజయవంతంగా ఇచ్చిన మాట ప్రకారం నిర్వహించి ప్రజలకు యసుపరిపాలన అందించి తొలిఅడుగు వేశామని, ఈ వివరాలను ప్రజలకు వివరించేలా ప్రభుత్వం సుపరిపాలనలో తొలిఅడగు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఈ వివరాలను అన్నింటిని తెలుసుకోవాలని ఆనం కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, ఇరిగేషన్ ఈఈ రవి, మెప్మా సివో జి.మాధవి, ఎంఏవో కిషోర్‌బాబు, వివిద శాఖల అధికారులు, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం నాయకుడు దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ నాయకురాలు పులిమి శైలజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం మండల తెలుగుదేశం అధ్యక్షులు సుంకరపెంచలచౌదరి, అబ్బూరు రమేష్‌నాయుడు, బాణా శ్రీనివాసులురెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు కేతా విజయభాస్కరరెడ్డి, టిడిపి జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, చెరుకూరు పద్మావతమ్మ, దగ్గుమాటి శివకోటారెడ్డి, పొడమేకల పెంచలయ్యయాదవ్, కొప్పోలు రమాదేవి, మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, గంధళ్ళ వేణు, తెలుగుదేశం నాయకులు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి (ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్), తెలుగుదేశం నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఇందూరు వెంకటరమణారెడ్డి, మోదేపల్లి పెంచలనాయుడు, రామిరెడ్డి మోహన్‌రెడ్డి, చీర్ల వెంకటేశ్వర్లు, షేక్‌హయత్‌బాషా, కాపా వెంకటసుబ్బయ్య, గ్రామ టిడిపి నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, పలువురు అధికారులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలను వెంటనే పెంచాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు, ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు మద్దతుగా ఆత్మకూరులో కూడా సిఐటియు అనుబంధ మున్సిపల్ ఉద్యోగుల,కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం అర్ధరాత్రినుండి సమ్మెకు దిగారు. గురువారం వారంతా మున్సిపల్ కార్యాలయం ఎదుట స్థానిక సిఐటియు, సిపిఎం, అనుబంధ మున్సిపల్ కార్మికుల సంఘ నాయకులతో కలిసి శిబిరంలో బైఠాయించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొంతకాలంగా తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజనీరింగ్‌విభాగం ఉద్యోగులు, కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోనందున తాము కూడా ఆత్మకూరులో సమ్మెకు నిర్ణయించామన్నారు. జివోనెంబర్ 36ప్రకారం మున్సిపల్ కార్మికులకు ఇచ్చే 21వేలరూపాయల వేతనం ఇంజనీరింగ్ కార్మికులకు కూడా ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగవిరమణ వయోపరిమితి 60నుండి62 సంవత్సరాలకు పెంచాలని, ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలను వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులు వీధిదీపాలు, వాటర్‌సరఫరా, పబ్లిక్‌హెల్త్ విభాగాల్లో పనిచేస్తున్నారని, వారు సమ్మె చేస్తే ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. మున్సిపల్‌శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చొరవతీసుకోవాలని వారు కోరారు. ఎలాంటి షరుతులు లేకుండా ప్రభుత్వసంక్షేమపథకాలను



కార్మికులకు వర్తింపజేయాలని, 17రోజుల సమ్మెకాలపు ఒప్పందాలైన రిటైర్మెంట్‌బెనిఫిట్స్, ఎక్స్‌గ్రేషియా 5లక్షలనుండి 7లక్షలకు పెంపు, తదితర హామీల జివోను విడుదలచేయాలని వారు కోరారు. చట్టబద్ధమైన సెలవులు అమలు చేయాలని, ఎన్ఎంఆర్, బదిలీ, కోవిడ్, క్లాబ్‌డ్రేవర్లకు జివో 36 ప్రకారం జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలని వారు కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు జి.వి.శివప్రసాద్, పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, సిఐటియు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆత్మకూరు నాగయ్య, కొండమూరు హజరత్తయ్య, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని, మున్సిపల్ కార్మికనాయకులు జి.నాగేంద్ర,గురవయ్య, దేవరపాటి చిన్నబాబు, రిజ్వాన్, ఇంజనీరింగ్ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ వాహనాలన్నిటినీ విధులలో వినియోగించండి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని పారిశుధ్య నిర్వహణ పనుల కోసం వినియోగించే చెత్త సేకరణ మినీ వాహనాలు, ట్రాక్టర్లు, స్వీపింగ్ మిషన్లు, ఇతర భారీ వాహనాలను క్రమం తప్పకుండా ప్రతిరోజు విధులలో ఉపయోగించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణ పర్యవేక్షణలో భాగంగా స్థానిక 42వ డివిజన్ కుక్కల గుంట ప్రాంతంలోని నగరపాలక సంస్థ వెహికల్ షెడ్డును కమిషనర్ గురువారం తనిఖీ చేశారు. షెడ్డులో పార్కింగ్ చేసి ఉన్న కొన్ని వాహనాలను గమనించిన కమిషనర్, చెత్త సేకరణకు వాటిని ఎందుకు వినియోగించడం లేదు అని అధికారులను విచారించారు. చిన్నపాటి మరమ్మతులు, తదితర సమస్యలు ఉంటే వెంటనే పూర్తి చేసి తిరిగి వాటిని విధులలోకి వినియోగించాలని కమిషనర్ ఆదేశించారు. నగరవ వ్యాప్తంగా ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగించేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# అతిథిగృహనిర్మాణ పనులు ప్రారంభం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో పంచాయతీరాజ్ అతిథిగృహనిర్మాణపనులను గురువారం మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. గతంలో ఇక్కడ ఉన్న అతిథిగృహం శిధిలంకాగా రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గమనించి నూతన అతిథిగృహ నిర్మాణానికి 1.75కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేయించారు. టెండర్‌ప్రక్రియను కూడా పూర్తిచేయించారు. పాతభవనాన్ని తొలగించారు. నూతన అతిథిగృహ నిర్మాణానికి మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి పనులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఇ షేక్ ఖాదర్‌మస్తాన్, బట్టేపాడు ఎంపిటిసి మెంబర్ డాక్టర్ తూమాటి శశిధర్‌రెడ్డి, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, వాసిలి తెలుగుదేశం నాయకుడు గద్దె వీరరాఘవులునాయుడు, నిర్మాణపనుల మేస్త్రీ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. పనులను నాణ్యంగా, వేగవంతంగా జరిగేలా తాము పర్యవేక్షిస్తానని ఎంపిపి వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ అతిధిగహానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ప్రత్యేక కృత్ఞతలని వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

## నలుగు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి పట్టణానికి చెందిన ప్రముఖుల రామస్వామి హాస్పిటల్ అధినేత డాక్టర్ మంచి కంటి రామస్వామి వారి కుమారులు వెంకటసౌరవ్ వివాహ నలుగు కార్యక్రమానికి గురువారం కావలి పట్టణంలోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. నూతన వరుణ్ణి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించాడు.

# నారాయణ విద్యాసంస్థలలో వన మహోత్సవం




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలోని నారాయణ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు వనమోహత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నారాయణ హై స్కూల్ నుండి స్థానిక ఎంఈఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. బంగ్లా సెంటర్లో విద్యార్థిని విద్యార్థులు మానవహారం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు సేవ్ ప్లాంట్స్ సేవ్ ఎర్త్ అంటూ ప్రకార్డులు ప్రదర్శించారు. అనంతరం ఎంఈఓ కార్యాలయం దగ్గర నారాయణ ప్రిన్సిపల్ ప్రమీల ఆధ్వర్యంలో అధ్యాపకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నారాయణ ప్రిన్సిపల్ ప్రమీల మాట్లాడుతూ మొక్కలను జాగ్రత్తగా చూసుకునేలాగా ప్రతి ఒక్క మనిషి అలవాటు చేసుకోవాలన్నారు. మానవాళికి అవసరమైన ఆక్సిజన్ మొక్కల నుండే వస్తుందని అందుకని తప్పనిసరిగా ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలన్నారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నారాయణ విద్యాసంస్థలు నిర్వహిస్తున్నాయని అలాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి నారాయణ సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి సహకారం అందించారన్నారు. కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులకుఅభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నవీన్, జగదీష్, హజరత్, రమణ, సత్యనారాయణ, మల్లికార్జున, సునీత, రేష్మ, హారిక, నరేంద్ర, అనూష విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మొగళ్ళూరు ఆలయాల్లో చోరీ.. అమ్మవారి మంగళ సూత్రాలు అపహరణ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఒకే రోజు ఏకకాలంలో 4 ఆలయాలలో చోరీ జరిగిన సంఘటన పొదలకూరు మండలంలోని మొగళ్ళూరు గ్రామంలో గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. గ్రామంలోని అరుంధతి వాడలోనున్న మాతమ్మ ఆలయం గేటు తాళం పగులగొట్టి లోనికి వెళ్లిన దుండగులు అమ్మవారి మంగళ సూత్రాలు, ముక్కు పుడకను అపహరించుకు వెళ్లారు. అలాగే మొగల్లూరు నుంచి ఊచపల్లికి వెళ్లే దారిలో నున్న భద్రకాళమ్మ ఆలయంలోని అమ్మవారి బంగారు మంగళ సూత్రాలు, ముక్కుపుడక, కనురెప్పలను తస్కరించారు. కాగా గ్రామంలోని రామాలయంలో హుండీ ఎత్తుకెళ్లి సమీపంలోని చెరువు వద్ద పగలగొట్టి నగదు తీసుకొని హుండిని చెరువులో వదిలి వెళ్లారు. అలాగే గ్రామ నడిబొడ్డున ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ఉన్న హుండీని పగలగొట్టి సుమారు రూ.20వేల నగదును ఎత్తుకెళ్లారు. ఒకేరోజు ఏకకాలంలో నాలుగు ఆలయాలలో చోరీ జరగడంతో గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు. అమ్మవార్ల ఆలయాలలో సుమారు రూ. 4లక్షల విలువైన దాదాపు 42 గ్రాముల బంగారు నగలు చోరీకి గురైనట్లు గ్రామస్తులు వెల్లడించారు. పొదలకూరు పోలీసులు చోరీకి గురైన ఆలయాలను పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అనధికార నిర్మాణాలపై ఛార్జ్ షీట్లు దాఖలు చేయండి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు లేకుండా చేపట్టే అనధికార నిర్మాణాలు, అనుమతులను అతిక్రమించి చేపట్టే అక్రమ కట్టడాలను గుర్తించి, సంబంధిత యజమానులపై ఛార్జ్ షీట్లు దాఖలు చేసి నోటీసులు జారీ చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనుమతులకు విరుద్ధంగా నగరంలో నిర్మించిన అన్ని భవనాలకు చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. చార్జిషీట్లలో అన్ని వివరాలను సమగ్రంగా పొందుపరిచి, దాఖలా అనంతరం తీసుకోవాల్సిన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ఛార్జ్ షీట్ ఆధారంగా కోర్టు మంజూరు చేసిన సమన్లను అక్రమ నిర్మాణాల భవన యజమానులకు స్వయంగా అందజేయాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయం పరిధిలోని అనధికార లేఔట్లను నిర్మాణ స్థాయిలోనే గుర్తించి, అనుమతులు లేని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనధికార నిర్మాణాలు, అక్రమ కట్టడాలకు సంబంధించిన కోర్టు కేసుల వాయిదాల సమయంలో క్రమం తప్పకుండా కౌంటర్లు దాఖలు చేస్తూ, పెండింగ్ లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్ చార్జి డిప్యూటీ సిటీ ప్లానర్ రఘు నాథ్ రావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నెల్లూరులో బీజేపీ.. బిఆర్ఎస్ నేతలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జీజీహెచ్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న కేఫ్‌లో బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్. బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మరియు కేటీఆర్ ఫౌండేషన్ తెలంగాణ కన్వీనర్ ముజీబ్ గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న కేఫ్‌లో ఒకరినొకరు పరిచయం చేసుకొన్నారు. జల వివాదాలపై కొంతసేపు ఇరువురు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నేత మిడతల రమేష్ మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా నీటి వివాదాలను అధ్యయనం చేస్తున్నానని తెలిపారు. జల వివాదాలపై ప్రభుత్వ విధానాలు ఒక విధంగా.. రాజకీయ పార్టీల విధానాలు మరో విధంగా.. వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్న అంశాలను ముజిబ్‌కు వివరించారు. 1980లో గోదావరి జలాల నీటి కేటాయింపులు మహారాష్ట్ర. ఆంధ్రప్రదేశ్‌ల మధ్య పంచాయతీ జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సముద్రంలో కలిసే నీటిపై 45 సంవత్సరాలుగా సమస్యలు ఉత్పన్నం కాలేదు.. రాష్ట్ర విభజన తర్వాత సముద్రంలో కలిసే నీటిలో మార్పు లేదు. సముద్రంలో కలిసే నీటినీ మిగులు జలాల! వరద జలాల! వివాదం ఎప్పుడు రాలేదు. గోదావరి జలాలు సముద్రంలో కలిసే నీటిపై చర్చ. రాజకీయ వివాదాల మూలంగా కృష్ణా జలాలపై కి మరలింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కృష్ణా జలాలు సముద్రంలో కలిసే నీటిని మిగులు జలాలు వరద జలాలు నికరజలాలు అని తేడా లేకుండా దిగువ ప్రాంతాల వారికి మాత్రమే హక్కులు ఉంటాయని స్పష్టం చేసింది. తెలంగాణ ప్రభుత్వం ట్రిబ్యునల్ తీర్పుపై కోర్టుకు వెళ్లడంతో పాత బచావోత ట్రిబ్యునల్ నీటి కేటాయింపులను మాత్రమే పరిగణలోనికి తీసుకోవడం వలన జలవివాదాలు రాజకీయ వివాదంగా మారిపోయింది. వాస్తవ పరిస్థితుల్లో అత్యంత దిగు వ ప్రాంతమైన ఉమ్మడినెల్లూరు జిల్లా రైతులకు జరగబోయే నష్టాలను వివరించారు.

# ఘనంగా బ్లెస్డ్ హోమ్ మొదటి వార్షికోత్సవం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం కచ్చురమెట్టలో మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం ఘనంగా సమస్త ప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన నాటకంతో ఎమ్మెల్యే ఆకర్షితులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పేద ప్రజలకు ఎంతో సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమని తెలిపారు. పేద ప్రజలను బంగారు కుటుంబాలుగా మార్చే మాత్రమే చేపడుతున్నట్లు తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ ని ఈ సందర్భంగా అభినండిచారు ఈ సంస్థ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమస్య వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు,ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, పొట్లూరు శ్రీనివాసులు, తిరువీధి ప్రసాద్, సంస్థ ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లల్లో పోషక లోపాలను గుర్తించాలి



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల్లో పోషక లోపాలను గుర్తించి వారికి తగిన మోతాదులో ఆహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ షేక్ షాను అన్నారు. ఆమె గురువారం మండలంలోని పోలంగారిపల్లి, బసినేనిపల్లి ఏసీ నగర్ అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. పిల్లల్లో పోషక లోపాలను గుర్తించేందుకు పిల్లల ఎత్తు, బరువులను సక్రమంగా నమోదు చేయాలన్నారు. మెనూ ప్రకారం గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలన్నారు. అలాగే సిబ్బంది సమయపాలన పాటించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్ప వన్నారు. కిశోర వికాసం ద్వారా బాలికల్లో అవగాహన కల్పించి బాల్యవివాహాలను నిర్మూలించాలన్నారు. అనంతరం ముఖ ఆధారిత రేషన్, పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు అంగన్వాడీ కార్యకర్తలు సులోచన, సంపూర్ణ, హుస్సేన్బీ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో తనిఖీలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల, దుకాణాల్లో గురువారం కమిషనర్ రేట్, విజిలెన్స్, వ్యవసాయ శాఖ డిపార్ట్మెంట్, నుంచి వచ్చిన బృందం కావలి మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.లలిత ఆధ్వర్యంలో పట్టణంలోని నాగార్జున సీడ్స్, సిరి సీడ్స్, షాపులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నాణ్యత పరమైన అంశాలు, స్టాక్ వివరాల లభ్యత, స్టాకు రిజిస్టర్లు, ఫారం ఏ, లైసెన్స్ కాపీలు, క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి డీలరు తప్పనిసరిగా స్టాక్ బోర్డు నిర్వహించాలని స్టాక్ వివరాలను స్టాక్ రిజిస్టర్‌లో ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. అలాగే ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా విక్రయించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సిహెచ్ రవికుమార్, సీఐ రాఘవరావు, ఒంగోల్ ఏడిఏ, డిఏఓ నెల్లూరు నరసాజి తదితరులు పాల్గొన్నారు.

# నేమ్ బోర్డు లేని పబ్లిక్ హెల్త్ డీఈ కార్యాలయం



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని పొదలకూరు రోడ్డులో ఉన్న పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయానికి కనీసం నేమ్ బోర్డు కూడా లేకపోవడం విశేషం. ఈ కార్యాలయం పరిధిలో ఒక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇద్దరు అసిస్టెంట్ ఇంజనీర్లు, సిబ్బంది ఉన్నారు. అయితే ప్రజలకు ఈ కార్యాలయం ఎక్కడుందో కూడా తెలియని విధంగా పొదలకూరు రోడ్డు వాటర్ ట్యాంక్ వద్ద, నగరపాలక సంస్థ పరిధిలోని 33వ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ సెక్షన్ ఆఫీస్ పక్కనే ఈ కార్యాలయం ఉంది. అయితే ఈ కార్యాలయం ఉన్నప్పటికీ ప్రజలకి ఎవరికీ తెలియని విధంగా కనీసం ఆ కార్యాలయం నేమ్ బోర్డు కూడా ఈ ప్రభుత్వ కార్యాలయానికి లేకపోవడం చూస్తుంటే ఇక్కడ అధికారులు పనితీరు ఏ విధంగా ఉందో అర్ధమవుతుంది. ఎవరైనా వచ్చిన ఇదేదో లే అనే విధంగా ఈ కార్యాలయం ఉంది. కనీసం ఇక్కడ ఎంతమంది అధికారులు ఉన్నారు, ఎవరు వీధులకు వస్తున్నారు? ఎవరు వీధులకు రావడం లేదో కూడా తెలియని విధంగా ఈ కార్యాలయం ఉండడం విశేషం. ప్రతిరోజు ఇక్కడకు అధికారులకు రాకపోయినా ప్రశ్నించే వారు కూడా లేరు. ఎందుకంటే పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ఇక్కడ ఉందని చదువుకున్న వారికి కూడా తెలియని విధంగా ఈ కార్యాలయం ఒక మూల ఉంది. నగరపాలక సంస్థ పరిధిలో కోట్ల రూపాయలతో తాగునీటి పథకం, భూగర్భ డ్రైనేజీ పనులకు సంబంధించి ఇక్కడ అధికారులే పర్యవేక్షించవలసి ఉంది. అదేవిధంగా ఈ కార్యాలయం పరిధిలో అల్లూరు, బుచ్చిరెడ్డిపాలెం, ఆత్మకూరు మున్సిపాలిటీలకు సంబంధించి పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం పనులు పర్యవేక్షించవలసి ఉంది. అయితే ఇక్కడ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ఉంది అన్న సంగతి సామాన్య ప్రజలకు తెలియకపోవడం గమనార్హం. కిలోమీటర్ దూరంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఈ కార్యాలయం ఉంది. పబ్లిక్ హెల్త్ సర్కిల్ కార్యాలయం ఇక్కడ ఉన్నప్పటికీ అధికారులు ఎప్పుడూ ఈ కార్యాలయం పై దృష్టి పెట్టిన సంఘటనలేదని చెప్పవచ్చు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న పబ్లిక్ హెల్త్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ విభాగం ఈ విధంగా ఉన్నప్పటికీ దీనిపై పర్యవేక్షణ చేసే అధికారి లేకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడింది. ఇకనైనా అధికారులు ప్రజలకు తెలిసే విధంగా ఈ కార్యాలయానికి నేమ్ బోర్డు ఏర్పాటు చేస్తే ఎంతో బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.

### వృద్ధులకు, ఇంటి వద్దకే రేషన్ సరపరా..

# పగడ్బందీగా నిర్వహించండి : ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు గురువారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అధ్యక్షతన డిఎస్ఓ, ఎన్.విజయ కుమార్‌తో కలిసి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా పౌర సరఫరాలు వినియోగదారులు వ్యవహారాలపై ఎమ్మెల్యే మాట్లాడారు. సివిల్ సప్లై ద్వారా డీలర్లకు అందిన బియ్యాన్ని సక్రమంగా లబ్ధిదారులకు అందేలాగా చూడాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం అమలుపరుస్తున్న విధానాన్ని అందుపుచ్చుకోవాలన్నారు. వృద్ధులు వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ అందించాలని తెలిపారు. గత ప్రభుత్వం విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని తెలిపారు. ఒకే డీలర్ వద్ద ఎక్కువ రేషన్ కార్డులు ఉంటే వాటిని వేరు చేసి మరొక డీలర్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. రెండు మూడు కాలనీలకు కలిపి ఒక రేషన్ డీలర్ ఉంటే వాటిని కూడా వేరు చేయాలని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో ఉన్న రేషన్ డీలర్లను వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే తొలగించారని, ఇప్పుడు వారినే కొనసాగిస్తున్నామని, అయినప్పటికీ వారిలో మార్పు రాలేదన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమీక్షలో పాల్గొన్న నాయకులు వారి మండలాల్లో జరుగుతున్న ఇబ్బందులు, గురించి వివరించారు. ఇబ్బందులు తొలగేలాగా చూస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ అంకయ్య, డిఎం అర్జున్ రావు, రెవిన్యూ సిబ్బంది. ఎనిమిది మండలాల మండల కన్వీనర్లు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధులు చెక్కులు పంపిణీ : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, ఏఎస్ పేట, చేజర్ల, సంగం, అనంత సాగరం, మర్రిపాడు మండలాలకు చెందిన 32 కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి 32కోట్ల రూపాయల చెక్కులను రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పంపిణీ చేశారు. గురువారం రాత్రి ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అల్లీపురంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి రామనారాయణరెడ్డి ఈచెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిదరకాలుగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని వారికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా తమ సహాయనిధులనుండి నగదును మంజూరు చేస్తున్నారన్నారు. ఎవరూ ఇబ్బందిపడకూడదన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో అనారోగ్యబాధితులకు కోట్లాది రూపాయల సిఎం సహాయనిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఆయా కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న ముఖ్యమంత్రి గొప్ప మానవతావాది అని రామనారాయణరెడ్డి కొనియాడారు. చెక్కులు అందుకున్నవారు మంత్రి రామనారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, ఇరిగేషన్ ఈఈ రవి, మెప్మా సివో జి.మాధవి, ఎంపివో కిషోర్‌బాబు, వివిద శాఖల అధికారులు, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం నాయకుడు దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ నాయకురాలు పులిమి శైలజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం మండల తెలుగుదేశం అధ్యక్షులు సుంకరపెంచలచౌదరి, అబ్బూరు రమేష్‌నాయుడు, బాణా శ్రీనివాసులురెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు కేతా విజయభాస్కరరెడ్డి, టిడిపి జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య,మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, చెరుకూరు పద్మావతమ్మ, దగ్గుమాటి శివకోటారెడ్డి, పొడమేకల పెంచలయ్యయాదవ్, కొప్పోలు రమాదేవి, మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, గంధళ్ళ వేణు, తెలుగుదేశం నాయకులు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి (ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటి వైస్‌చైర్మెన్), తెలుగుదేశం నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఇందూరు వెంకటరమణారెడ్డి, మోదేపల్లి పెంచలనాయుడు, రామిరెడ్డి మోహన్‌రెడ్డి, చీర్ల వెంకటేశ్వర్లు, షేక్‌హయత్‌బాషా, కాపా వెంకటసుబ్బయ్య, గ్రామ టిడిపి నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీనివాసులురెడ్డి,పలువురు అధికారులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

### శిక్షణలో అంశాలను బిఎల్వోలు

# క్షేత్రస్థాయిలో అమలు పరచండి : ఈఆర్ఓ



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** భారత ఎన్నికల సంఘం నిర్దేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలతో గత నాలుగు రోజులుగా శిక్షణలో నేర్చుకున్న అంశాలను బూత్ లెవెల్ అధికారులంతా క్షేత్రస్థాయిలో అమలుపరచాలని నెల్లూరు సిటీ 117 నియోజకవర్గం ఈ.ఆర్.ఓ వై.ఓ నందన్ బి.ఎల్.ఓ లను ఆదేశించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఎలెక్టోరల్ రోల్స్ లో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో చివరి రోజు బిఎల్వోల శిక్షణ తరగతులను కమిషనర్, ఈఆర్ఓ గురువారం పర్యవేక్షించి శిక్షణ ధ్రువీకరణ పత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ మాట్లాడుతూ.. శిక్షణలో నియోజకవర్గం పరిధిలోని 265 మంది బూత్ లెవెల్ అధికారులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించి, ప్రతిరోజు సంబంధిత అంశాలపై పరీక్షలను నిర్వహించామని తెలిపారు. శిక్షణ ద్వారా ప్రాథమికంగా ప్రతి యేటా నియోజకవర్గ ఓటర్ జాబితా సవరణలో తీసుకోవాల్సిన కీలకమైన అంశాలపై అవగాహన కల్పించామని తెలిపారు. శిక్షణలోని అంశాలను అనుసరించి ఆన్లైన్ ద్వారా అందుకున్న అన్ని దరఖాస్తులను పారదర్శకంగా విచారించి అర్హులను బి.ఎల్.వోలు గుర్తించాలని సూచించారు. అర్హులైన వారి నమోదుకు జాబితాలను సంబంధిత ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు. బి.ఎల్.ఓలు తమ పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించి వివరాలను సేకరించాలని, కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదయ్యేలా జాగ్రత్తలు వహించాలని సూచించారు. స్థిర నివాసం లేని వారు, సంచార జాతి ప్రజలను గుర్తించి ఓటరు నమోదుకు అవకాశాలను పరిశీలించాలని సూచించారు. దివ్యాంగులు, వయో వృద్దులను గుర్తించి వారి వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని ఈ.ఆర్.ఓ సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బంది సేకరించిన వివరాలను ఉన్నతాధికారులు పారదర్శకంగా పరిశీలించాలని, వివరాల పరిశీలనకు స్వయంగా గృహాలను సందర్శించి ఓటర్లతో ప్రత్యక్షంగా మాట్లాడాలని ఈ.ఆర్.ఓ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పద్మావతి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# యువత ఉద్యోగావకాశాలకోసం మెగాజాబ్‌మేళా



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మెట్టప్రాంతాలైన ఆత్మకూరు, ఉదయగిరి ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించి వారికి బంగారుభవిష్యత్తు కల్పించాలన్న లక్ష్యంగా ఆత్మకూరులో ఆగస్టు1,2 తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా మెగాజాబ్‌మేళా నిర్వహించనున్నామని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాత్రి మెగాజాబ్‌మేళా నిర్వహించనున్న స్థానిక ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజిని ఆయన పరిశీలించారు. అక్కడి ఏర్పాట్లు గురించి అధికారులతో చర్చించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 60 పెద్ద బహుళజాతి కంపెనీల వారు ఈకార్యక్రమంలో పాల్గొని నిరుద్యోగులను ఉద్యోగాలకు ఎంపికచేసుకుంటారని ఆనం వెల్లడించారు. డిఆర్‌డివో మాజీ చైర్మెన్ డాక్టర్‌చ గుండ్రా సతీష్‌రెడ్డి సహకారంతో ఈ మెగాజాబ్‌మేళాను ఏర్పాటుచేస్తున్నామన్నారు. దాదాపు 1400మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్. బిటెక్ చదివిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆనం కోరారు. అందుకుగాను ఆన్‌లైన్‌లో క్యుఆర్‌కోడ్‌తో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

### ఆరుకోర్సులతో ఇంజనీరింగ్ కాలేజి

ఆత్మకూరుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గతంలో ఇచ్చిన హామీమేరకు విక్రమసింహపురి ఇంజనీరింగ్‌కాలేజిని మంజూరు చేశారని, అమేరకు ఈ విద్యాసంవత్సరమే తరగతులు నిర్వహించేలా విద్యాశాఖామంత్రి నారాలోకేష్‌బాబు ఆమోదం తెలిపారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆరుకోర్సులతో 300మందికి ఈకాలేజిలో ఇంజనీరింగ్ కోర్సు చేసే అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరులో ఇంజనీరింగ్‌కాలేజి భవనాల ఏర్పాటుకు 15 ఎకరాల భూమిని కూడా ఆర్డీవో ఃఎంపికచేశారని ఆనం పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్, ఆర్టిపిషియల్ ఇంటలిజెన్స్, డేటా సైన్స్, ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజి తదితర కోర్సుల్లో ప్రవేశం ఉంటుందన్నారు. యువతీ, యువకులకు ప్రత్యేక హాస్టల్ సౌకర్యం ఉంటుందన్నారు. ప్రస్థుతానికి రెండేళ్ళపాటు ఈకాలేజిని నెల్లూరులోని విఆర్‌కాలేజిలో నిర్వమిస్తామని, ఇక్కడ భవనాలు నిర్మించాక ఆత్మకూరుకు తరలిస్తామని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని, తహశిల్దారు పి.పద్మజాకుమారి, జిల్లా ఉద్యానవనశాఖాధికారి సుబ్బారెడ్డి, సమగ్రశిక్ష అభియాన్ పివో వెంకటసుబ్బయ్య, సీడాప్ అధికారిణి హైమావతి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, సుంకరపెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి(ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్), కాలేజి ప్రిన్సిపాల్, పలుశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఉపాధ్యాయులకు పాతపెన్షన్ అమలుచేయాలి : ఆపస్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాతపెన్షన్ అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కె.రాజగోపాలాచార్యులు, పట్నం అనీల్‌కుమార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందే విడుదలైన 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు కేంద్రప్రభుత్వ ఉత్తర్వు 57ప్రకారం పాతపెన్షన్ విధానం అమలుచేకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం సరైన విధానం కాదని వారు పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం 57ఉత్తరువు ప్రకారం మన రాష్ట్రంలో ముగ్గురు ఐఏఎస్ అధికారులకు పాతపెన్షన్ అమలుచేసిన గత రాష్ట్ర ప్రభుత్వం 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాతపెన్షన్ అమలు చేస్తామని కాలయాపన చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంకు ఎన్నిదపాలుగా విన్నవించినా దాటతవేత ధోరని అవలంభిస్తుండడం శోఛనీయమన్నారు. పాతపెన్షన్ విధానం అమలుచేయాలని కోరుతూ రాష్ట్రకమిటీ ఆదేవాలమేరకు 18వతేదీ శుక్రవారం జిల్లాకేంద్రమైన నెల్లూరు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని రాజగాపాలాచార్యులు, అనీల్‌కుమార్‌లు పేర్కొన్నారు. పాతపెన్షన్ అమలయ్యేంతవరకు ఆపస్ పోరాటం సాగిస్తుందని వారు వెల్లడించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమానికి ఆపస్ బాధ్యులు, ఉపాధ్యాయులు అధికంగా తరలిరావాలని రాజగోపాలాచార్యులు, అనీల్‌కుమార్‌లు కోరారు.

## మధ్యవర్తిత్వ అవగాహన ర్యాలీ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో గురువారం స్థానిక సీనియర్ సివిల్‌జడ్జి, న్యాయసేవా అధికారసంఘం చైర్‌పర్సన్ బి.గాయత్రి ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వం దేశంకోసం నినాదంతో ప్రత్యేకంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మధ్యవర్తిత్వం వలన కలిగెడి ప్రయోజనాలు, క్లయింట్లకు తగ్గే వ్యయప్రయాలసను గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో జూనియర్‌సివిల్‌జడ్జి ఎల్.జగదీష్‌కుమార్, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ శిరాజుద్దీన్, కార్యదర్శి షేక్ రసూల్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతివ్యవసాయం రైతులకు అత్యంత ప్రయోజకరం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రకృతివ్యవసాయ విధానం రైతులకు ప్రయోజనకరమని, వ్యయం తగ్గుతుందని, నాణ్యమైన ఎక్కువ ఉత్పత్తులు లభిస్తాయని వ్యవసాయ సహాయసంచాలకులు ఇ.శైలజాకుమారి పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరులోని మండలసమాఖ్యభవనంలో ప్రకృతివ్యవసాయం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా శైలజాకుమారి మాట్లాడుతూ వరికోసే 10నుండి15రోజుల ముందు చివరితడి ఆరకముందే నవధాన్యాలు అలసందులు, సజ్జలు, నువ్వులు, దోసకాయ గింజలు, కొర్రలు, ఆవాలు,పెసలు, మినుములు చల్లుకోవడం వలన కలుపు నివారణ అవుతుందన్నారు. ప్రకృతివ్యవసాయం గురించి లబించే ప్రయోజనాలను ఆమె వివరించారు. స్తానిక ఉద్యానవనశాఖ అధికారి సి.హెచ్.రాజశేఖర్ మాట్లాడుతూ తమ శాఖ ద్వారా ఉన్న పథకాలు, సబ్సిడిలు గురించి వివరించారు. మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు మాట్లాడుతూ అన్నదాతసుఖీభవ, పంటలభీమా తదితర అంశాలగురించి వివరించారు. సంగం మండల ఉద్యానవనాధికారి కార్తీక్ మాట్లాడుతూ తమ శాఖ పథకాలను సుదీర్ఘంగా వివరించారు. జూనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ (మార్కెటింగ్ అండ్ సర్టిఫికేషన్) కె.కోటేశ్వరరావు ఇ.గ్రూప్ చేసేటపుడు ప్రకృతివ్యవసాయం రైతులకు న్యాచురల్‌సార్మింగ్ అనే ఆప్షన్‌లో నమోదుచేయాలని విఏఎలు, విహెచ్ఏలకు సూచించారు. మాస్టర్ ట్రైనర్ వి.వెంకటలక్ష్మి, డిజిటల్‌మాస్టర్ ట్రైనర్ టి.విజయసింహ, ఏయివో కృష్ణవేణి, ఆత్మకూరు, ఏఎస్‌పేట, అనంతసాగరం మండలాల విఏఎలు, విహెచ్ఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసుకుందాం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాజకీయాలకతీతంగా అభివృద్ధి,ప్రజాసమస్యల పరిష్కారం చేసుకుందామని, అందుకు తగిన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర దేవాదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి సిద్ధంగా ఉన్నారని ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎంపిడివో పి.రఫీఖాన్ ఆధ్వర్యంలో నిర్వమించిన ఆత్మకూరు మండలపరిషత్ సర్వసభ్య సమావేశానికి వేణుగోపాల్‌రెడ్డి అధ్యఓత వహించి నిర్వహించారు. తొలుత శాఖాల వారీగా సంబంధిత అధికారులు తమపరిధిలో మండలంలో జరుగుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వ నిర్ణయాలు తదితర అంశాలగురించి వివరించగా ఎంపిపి కేతా పలు అంశాల గురించి సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. అభివృద్ధి, సమస్యల పరిష్కారంలో అధికారులు చురుగ్గా వ్యవహరించాలని ఆయన కోరారు. రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని, మండలంలో అధికంగా ఉన్న రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలని, త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని, రైతులకు సోమశిల ప్రాజెక్టునుండి నీటిని సమృద్ధిగా రప్పించాలని, అవసరమైన చోట్ల రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని, గృహనిర్మాణాలు ప్రారంభించేలా, వారికి అవసరమైన పట్టాలు, పొజిషన్ సర్టిఫికేట్లు మంజూరు చేయాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులుతీయిస్తున్నారని, ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో జెడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు ఏసమస్యలున్నా, అవసరాలున్నా తమ దృష్టికి తెస్తే మండలస్థాయిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, వీలుకాకుంటే మంత్రి రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రి పార్టీలు, రాజకీయాలకతీతంగా ప్రజావసరాలు తీర్చేందుకు, సమస్యలు పరిష్కరించేందుకు, అభివృద్ధి సాధించేందుకు సిద్ధంగా ఉన్నారని కేతా పేర్కొన్నారు. ఎంపిడివో రఫీఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం పి4కార్యక్రమం రూపొందించిందని, అందులోభాగంగా ప్రజాప్రతినిధులు తమ పరిధిలో మార్గదర్శకులు(దాతలు)ను, బంగారు కుటుంబం (నిరుపేదలు)ను గుర్తించి తమ దృష్టికితెస్తే నమోదుచేస్తామని పేర్కొన్నారు. తహశిల్దారు పద్మజాకుమారి మాట్లాడుతూ తల్లికివందనం, అన్నదాతసుఖీభవ తదితర పథకాల్లో రెవిన్యూపరమైన సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని, సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని, పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని, రెవిన్యూపరమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వాసిలి తెలుగుదేశం నాయకుడు గద్దె వీరరాఘవులునాయుడు మాట్లాడుతూ తమ గ్రామంలో ఆధార్‌కార్డుల సమస్యలున్నాయని, దాంతో తల్లికివందనం పథకం కొందరికి అమలుకాలేదని, అన్నదాతసుఖీభవ పథకంకు మృతిచెందిన రైతుల కుటుంబసభ్యులను చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సమస్య పరిష్కరించాలని కోరగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపిపి వేణుగోపాల్‌రెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, ఉపమండలాధ్యక్షులు ఉద్దాల పెంచలరావు, కంభంశెట్టి ప్రమీల, మండల వ్యవసాయధికారి కె.కిషోర్‌బాబు, ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత, సూపర్‌వైజర్లు శ్రీదేవి, కస్తూరి, పి.ఆర్, హౌసింగ్ ఏయిలు షేక్ ఖాదర్‌మస్తాన్, శరత్‌చంద్ర, వైద్యాధికారిణి డాక్టర్ పి. అనూషాకుమారి, ఎంయివో అనంతలక్ష్మి, పశుసంవర్ధకశాఖ ఏడి వెంకటేశ్వర్లురెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏయి సుదర్శన్, వెలుగు ఏపిఎం, ఎన్‌ఆర్‌యిజిఎస్ ఏపివో, సోమశిల ప్రాజెక్టు, ఆర్‌అండ్‌బి, ఏయిలు, మురుగుళ్ళ, వాసిలి, బట్టేపాడు ఎంపిటిసి సభ్యులు సుభాషిణి, గద్దే ప్రసన్న, సర్పంచ్‌లు పి.చంద్రశేఖర్(మహిమలూరు), సూరం ప్రసాద్‌రెడ్డి(ఆరవేడు), జగన్నాథం లక్ష్మమ్మ(వెన్నవాడ), పూనుగుంట రేవతి(కరటంపాడు), మాముడూరు నరశింహులు(పడకండ్ల), వివిద శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సమ్మెకు విద్యుత్ ఉద్యోగుల సంఘం మద్ధతు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో గురువారం మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెలకు స్థానిక యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్‌యూనియన్ (యుఈఈయు) నాయకులు మద్ధతు తెలిపారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలను వెంటనే పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు, ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు మద్దతుగా వారు శిబిరంలో పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట స్థానిక సిఐటియు, సిపిఎం, అనుబంధ మున్సిపల్‌కార్మికుల సంఘ నాయకులతో కార్మికులు శిబిరంలో బైఠాయించగా యుఈఈయు నాయకులు పాల్గొని వారి ఆందోళన, సమ్మెకు తాము సంపూర్ణమద్ధతిస్తామని పేర్కొన్నారు. ఈసందర్భంగా యుఈఈయు నాయకులు మాట్లాడుతూ కొంతకాలంగా సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజనీరింగ్‌విభాగం ఉద్యోగులు, కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకొనకపోవడం విచారకరమన్నారు. ఈకార్యక్రమంలో యుఈఈయు రీజనల్ అధ్యక్షుడు కొండమూరు హజరత్తయ్య, డివిజన్‌నాయకులు షేక్ మస్తాన్, వి.వేణు, కె.ప్రసాద్, పి.హరిబాబు, పి.శివ, కార్మికసంఘాల నాయకులు నాగేంద్ర, గురవయ్య, చిన్నబాబు, రిజ్వాన్, సిఐటియు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా గ్రామసభ

## ● ప్రభుత్వ లక్ష్యం నెరవేరేనా?



**జలదంకి, మేజర్‌న్యూస్ :** పి4 సర్వేలో గుర్తించిన బంగారు కుటుంబాల జాబితా పరిశీలన కోసం గురువారం చోడవరం సచివాలయంలో నిర్వహించిన గ్రామసభ మొక్కుబడిగా జరిగింది. ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన గ్రామసభ, 12 గంటలకు ఏదో నలుగురితో మమ అనిపించారు. గ్రామసభ ప్రత్యేక అధికారి కూడా గ్రామసభలో 12 గంటలకు కూడా రాకపోవడం ప్రభుత్వ లక్ష్యం నీరు కారేలా ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్లతో సమావేశం నిర్వహించి, కొన్ని కుటుంబాలలో నయినా వెలుగులు నింప గలిగితె ఆ కుటుంబాలు బాగుంటాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇటీవల అభివృద్ధి అధికారులతో పి4పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను దిశా నిర్దేశం చేశారు. కానీ ప్రాథమిక స్థాయిలో అధికారులు నీరు కారుస్తున్నారు. ఇందుకు నిదర్శనం కనీసం స్థానిక అధికార పార్టీ నేతలకు కానీ, మిగిలిన కూటమి పార్టీల నేతలకు కానీ సమాచారం ఇవ్వకపోవడంతోపాటు ప్రజలకు సమాచారం ఇవ్వకుండా తూ తూ మంత్రంగా గ్రామ సభ నిర్వహించటం.మరి మండల పరిషత్ అధికారులు ఏమి చర్యలు తీసుకుంటారో చూడాలి.

# అభివృద్ధికి చిరునామా కూటమి ప్రభుత్వ పాలన

- సూపర్ సిక్స్ లో 80 శాతం హామీలు అమలు చేశాం
- ప్రజలతో మమేకం కండి అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించండి.
- ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ద్వారా ప్రజలతో పార్టీకి అనుబంధం పెరుగుతుంది
- మంత్రి లోకేష్ సారధ్యంలో ప్రభుత్వ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు
- గత ఐదేళ్లుగా తట్టెడు మట్టికి నోచుకోని రోడ్ల పై గుంతలు పూడ్చాము
- ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** పేదలకు మంచి చేయాలన్న ఏకైక లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. "సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా ఆమె బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని 13, 18 వార్డులలో పర్యటించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆమె ఇంటింటికెళ్లి ప్రజలకు వివరించారు.ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలు ఓపిగ్గా వింటూ ఇల్లిల్లూ తిరిగారు.పరిష్కారానికి అవకాశం వున్న సమస్యలను నాయకులుతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. వివిధ సమస్యలకు సంబంధించి ఆమె ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఎక్కడికెళ్ళినా చాలా మంచి ప్రభుత్వమని ప్రజలు ప్రశంసిస్తున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ప్రభుత్వం అమలు చేసిన పెన్షన్ల పెంపు, ఉచిత సిలెండర్లు, తల్లికి వందనం పథకాల గురించి ఆమె ప్రజలకువివరించారు. విద్యాశాఖామంత్రి లోకేష్ చేపట్టిన విద్యా సంస్కరణలు కారణంగా ఇప్పుడు క్లాస్ కు ఒక టీచర్ విధానం అమలులోకి వచ్చిందన్నారు. ఏ సమస్య వున్నా సంకోచించకుండా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రజల బాగోగులు తెలుసుకోవడం కోసమే సుపరిపాలంలో తొలిఅడుగు కార్యక్రమంలోభాగంగా ఇంటింటికి తిరుగుతున్నానన్నారు. ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్ళి చంద్రబాబు పరిపాలనలో అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను మనం ప్రజలకి తెలియ చేయాలని కోరారు. ఐదేళ్లుగా అస్తవ్యస్తం అయిన పరిపాలనను చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టి రాష్టాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాకా 3 వేలున్న వృద్ధాప్య పెన్షన్ 4 వేలు, మానవతా దృక్పధంతో దివ్యాంగుల పెన్షన్ రెట్టింపు చేసి 6 వేలుకు పెంపు, మహిళకు ఉచితంగా 3 సిలెండర్లు,ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ తల్లి కివందనం లాంటి సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.అన్నదాత సుఖీభవతో పాటు ఆగస్టు 15 నుంచి మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత బస్సు సోకార్యం కల్పిస్తున్నామన్నారు. త్వరలో పేదలకు ఇళ్ళు,ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మెన్ యారటపల్లి శివకుమార్ రెడ్డి, బుచ్చి పట్టణ కౌన్సిలర్లు,బుచ్చిరెడ్డి పాళెం మండల టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాస రావు,టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి,బత్తల హరికృష్ణ, పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు,నెల్లూరు దయాకర్ రెడ్డి,రామానాయుడు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** తపాలా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం స్థానిక డివిజన్ తపాలా కార్యాలయంలో సిబ్బం దితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుంచి త పాలా సేవలను డిజిటలైజేషన్ చేస్తున్నట్లు తెలిపారు. 24 నుంచి 25వ తేదీ వరకు రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ బ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. అన్నీ బీమా కంపెనీల కంటే తపాలా శాఖా ఎక్కువ మొత్తంలో బీమా డబ్బులు వె చ్యూరిటీ కింద అందజేస్తుందన్నారు. ఈ బీమా పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి పోస్టల్ ఇనస్పెక్టర్ వేగూరు. సాయికృష్ణారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పేరంటాల అమ్మ నెలపొంగళ్ళు



**దుత్తలూరు/వింజమూరు, మేజర్‌న్యూస్ :** దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ వెంగమాంబ పేరంటాలమ్మ తల్లి నెల పొంగళ్ళు వైభవంగా నిర్వహించారు ఆలయ ధర్మకర్తల మండలి ఆలయ ఈవో ఉషశ్రీ పర్యవేక్షణలో కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిపించారు ఈ పొంగళ్లకు దుత్తలూరు, పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారికి కార్యకర్తలు చెల్లించి తమ మొక్కులు తీర్చుకున్నారు తీర్థ ప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయంలో గురువారం సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన గ్రామ వ్యవసాయ సహాయకులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏడిఏ శేషగిరి ఏవో వాసు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయంలో భాగాలైన భాగాలైన 365 రోజులు భూమిని జీవవైవిధ్య రకాలైన పంటలతో కప్పి ఉంచడం ప్రతి వ్యవసాయ సహాయకుడు తన పరిధిలో పది ఎకరాల భూమిలో పీడీఎంఎస్ కిట్స్ రైతులతో వేయించాలన్నారు. అంతేకాకుండా రైతులను సాంప్రదాయ సాగు నుంచి ప్రకృతి వ్యవసాయం వైపు మళ్ళించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సిఎన్ ఎఫ్ సిబ్బంది అడిషనల్ డిప్యూటీ మేనేజర్ మునిరత్నం టెక్నికల్ ఆఫీసర్ సునీత, ఆంజనేయ రెడ్డి వ్యవసాయ సహాయకులు తదితరులు ఉన్నారు.

## ఇడిపి పై ముగిసిన శిక్షణ కార్యక్రమం

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో చివరి రోజు గురువారం మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.లీలా రాణి పాల్గొన్నారు. శిక్షణలో పాల్గొన్న మహిళలు, యువతులు తమ అభిప్రాయాల్లో ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని స్వయం ఉపాధి సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగతామని తెలిపారు.

## రాపూరులో భర్తను చంపిన భార్య



**రాపూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా రాపూరులో ఘోరం జరిగింది. ప్రియుడి కోసం ఓ భార్య భర్తనే చంపేసింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాపూరులోని అరుంధతీవాడకు చెందిన లేబాక శీనయ్య (28)కు ధనమ్మతో వివాహమైంది. ఆమెకు కళ్యాణ్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. దీంతో శీనయ్యను అడ్డు తొలగించుకోవాలని ప్లాన్ వేశారు. ధనమ్మ ప్రియుడితో కలిసి కరెంట్ వైరుతో శీనయ్య గొంతు బిగించి చంపేశారు. నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

## నేడు జడ్పీ సాధారణ సర్వ సభ్య సమావేశం

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నూతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు జరుగుతుందని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణా అధికారి జె.మోహన్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, జిల్లా విద్యాశాఖ, విద్యుత్ శాఖ లపై సమీక్ష సమావేశం జరుగుతుందని జెడ్పిసిఇఓ తెలిపారు. కావున జిల్లా ప్రజా పరిషత్ సభ్యులందరూ సమావేశానికి హాజరుకావాలని, జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని జెడ్పి సీఈఓ మోహన్ రావు అన్నారు.